ఇంతకు ముందెన్నడూ లేనంతగా 2024 సంవత్సరంలో ఉద్యోగ కల్పనతో పాటు నైపుణ్యాల జోరు, హోరు ఉంటాయని నిపుణుల అంచనా. విద్యార్థులూ, నిరుద్యోగ యువతతో పాటు యువ ఉద్యోగులు వివిధ రంగాల్లో మారుతున్న ధోరణి (ట్రెండ్) గుర్తించాలి. మినహాయింపు లేకుండా సామర్థ్యాలు పెంచుకునేందుకు సంసిద్ధం కావాలి. నేర్చుకోవాలన్న జ్ఞాన తృష్ణను జ్వలింపజేసుకుంటే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలే సోపానాలవుతాయి!

నైపుణ్యాల జోరు.. హోరు!

కొత్త సంవత్సరంలో ఉద్యోగ ప్రపంచంపై గంపెడు ఆశలతో యువత ఉత్కంఠగా నిరీక్షిస్తోంది. ఒక్క ఉద్యోగ అవకాశం సఫలమైతే జీవితం మలుపు తిరుగుతుందని ఫ్రెషర్లు ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది ఉద్యోగంలో ఒక మెట్టు పైకి ఎక్కిస్తుందని యువ ఉద్యోగులు ఆశిస్తున్నారు.

కలలూ, ఆశలూ అయాచితంగా నెరవేరవు. స్వప్నాల సాకారానికి కొత్త అవకాశాలపై చైతన్యం కలగడం మొదటి మెట్టు. దాని సాధనకు నిరంతర శ్రమ.. తర్వాతి సోపానం. మరి... నూతన సంవత్సరంలో ఉద్యోగ ప్రపంచం ఎటువైపు పయనిస్తోంది? అపార అవకాశాల పుష్పక విమానాన్ని నడిపే చోదక శక్తులేమిటి? అవకాశాల వెనుకున్న నైపుణ్యాల ఇంధనమేంటి? ఇవన్నీ పరిశీలిద్దాం.

ఈ చైతన్యం మనలో ప్రదీప్తమైతే... ఆ దిశగా కదిలి దశ మార్చుకునే సంకల్పం అంతరాంతరాళాల్లో అంకురిస్తుంది. ఆపై అది బలంగా మనసులోతుల్లోనుంచి బాహ్య ప్రపంచ అవకాశాలు అందుకునేందుకు విస్ఫోటమైతే విజయ సంకేతాలు ప్రస్ఫుటమవుతాయి.

సాంకేతికతకే అగ్రస్థానం

నాలుగైదు దశాబ్దాలుగా బహుముఖ జీవన రంగాలను ప్రభావితం చేసి... ప్రతిఫలాలనందిస్తున్న సాంకేతికతే 2024 సంవత్సరాన్ని ఏలనున్నది. తొలిదశలో కంప్యూటర్ల వినియోగాన్ని తడబడుతూ ఆమోదించిన పారిశ్రామిక, సేవారంగాలు, కొద్దికాలంలోనే దాని సౌలభ్యానికీ, ప్రయోజనాలకూ ఫిదా అయ్యాయి. ఆపై కంప్యూటరీకరణ అన్ని రంగాలనూ కమ్మేసింది. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకుంటే ప్రస్తుత ఉద్యోగ ప్రపంచంలో అద్భుతంగా వెలుగొందవచ్చు. ఈ అవసరాన్ని ఆలస్యంగా గుర్తిస్తే ఎక్కాల్సిన నైపుణ్యాల రైలు ఉద్యోగ జీవితకాలం లేటు అవుతుంది!

అల్గారిదమ్స్ ఆధారంగా సాఫ్ట్‌వేర్ విప్లవం వచ్చాక కంప్యూటర్ల వినియోగం రిటైల్ వ్యాపారం నుంచి అంతరిక్ష యానం వరకూ పాకిపోయింది. సకల రంగాల్లో సాంకేతిక వినియోగం సర్వవ్యాప్తమైంది. దేశవ్యాప్తంగా ఈ నైపుణ్యాలను అలవర్చుకున్న అరకోటి మందికి ఈ రంగం ఉద్యోగాలు కల్పించి శైశవ దశలో ఉన్న సేవారంగానికి అమృతకలశం అందించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఐటీ ఆధారిత భారత నిపుణులు సాధించిన విజయాలూ ప్రపంచ దేశాలను అబ్బురపరచాయి.

కంపెనీలు ఎప్పుడూ తమ ఆదాయాలను పెంచుకొని, వ్యయాన్ని తగ్గించుకునే పనిలో ఉంటాయి. పంద మంది కంప్యూటర్ ఉద్యోగులు పనిచేసే దగ్గర ఒకరు, వేయిమంది చేయాల్సిన పనులను చక్కబెట్టేందుకు పట్టుమని పదిమంది నడిపేలా కార్పొరేట్ రంగం ఆటోమేషన్ మీట నొక్కింది. దానితో 'కీ' బోర్డు ఆపరేట్ చేస్తే మహద్భాగ్యంగా భావించే రోజులు పోయాయి. అటువంటి సాధారణ పనులన్నింటినీ సాఫ్ట్‌వేర్‌తో సరిపెట్టే నైపుణ్యాలున్న నిపుణులు పరమపద సోపానపటంలో పెద్ద నిచ్చెన ద్వారా పైకి ఎగబాకుతున్నారు. ఈ ధోరణి గ్రహించక కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవడానికి మొరాయిస్తే పటంలో పామునోట పడక తప్పదు.

శరవేగంగా మార్పులు

జెండా నాటినట్టుగానో... నిటారుగా నిలబడ్డ కొండలాగానో మార్పు స్థిరంగా ఉండదు. మార్పు చైతన్య శీలం. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగ ప్రపంచంలోనూ శరవేగంగా మార్పులొస్తున్నాయి. ప్రపంచంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పసిగడుతూ అందుకు అనుగుణంగా స్పందిస్తున్న వాణిజ్యరంగం ఏయేటికా యేడు వికసిస్తోంది. తన ఉద్యోగులనూ ఇందుకు తగ్గట్టు ప్రోత్సహిస్తోంది. అంతర్గతంగా పోటీ వాతావరణం సృష్టిస్తోంది. దీంతో సాంకేతికంగా, వ్యక్తిత్వపరంగా అగ్రగణ్యులుగా ఉన్నవారికే అవకాశాలు లభిస్తున్నాయి.

అవకాశాల వెల్లువ వేటిలో?

ఈ కోణంలో చూసినప్పుడు కొన్ని రంగాలు 2024లో ప్రపర్ధమానంగా వెలుగొందుతాయి. కొత్త సంవత్సరంలో ఉద్యోగాల కల్పవృక్షాలుగా నిలుస్తాయి. అయితే నైపుణ్యాల పోటీకి తట్టుకొని ముందుకు రాగలిగినవారే దీని కింద సేద తీరవచ్చు.

- సృష్టికి ప్రతిసృష్టిగా అభివర్ణించే కృత్రిమ మేధ (ఏఐ) ప్రభంజనం విస్తరిస్తోంది. గత నాలుగేళ్లనుంచి 270 శాతం వృద్ధి సాధించిన ఏఐ... 'కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారా?.. అందలం ఎక్కిస్తా'నని యువతకు సవాలు విసురుతోంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్ రెండూ కవల పిల్లలే. మాతృక కంప్యూటర్ రంగం. నాస్‌కామ్ అంచనా ప్రకారం రాబోయే రెండేళ్లలో మన ఐటీ పరిశ్రమ ఆదాయానికి ఏఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా 120 నుంచి 150 బిలియన్ డాలర్లు సమకూరుతాయి. అందుకే ఏఐ-ఎం.ఎల్. నైపుణ్యాలు ఒడిసి పట్టుకున్నవారికి కంపెనీలు వెంటనే పట్టం కడతాయి.
- సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్- ఆటోమేషన్ రంగాలు ఇప్పటికే నిపుణులతో కుదురుకున్నా, వినూత్నంగా ఆలోచిస్తూ, రెండు మూడు నైపుణ్యాల సంగమంతో ముందుకొచ్చే యువతకు స్వాగతం పలుకుతున్నాయి. ఈ రంగాల్లో కొత్తగా ప్రవేశించిన కంపెనీలు ఉద్యోగ కల్పన విషయంలో దూకుడుగా ఉన్నాయి.
- ఆరోగ్య సేవల రంగం (హెల్త్‌కేర్ పరిశ్రమ) కొవిడ్ తర్వాత బాహుబలిగా నిలిచింది. దేశానికి ఆదాయం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తోంది. 2016 నుంచి ఏటా 22 శాతం వృద్ధితో ఎదుగుతున్న ఆరోగ్యసేవల రంగం గత ఏడాది 372 బిలియన్ డాలర్లను ఆర్జించింది. గత కొన్నేళ్ల నుంచి ఏటా 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తోంది. హెల్త్‌కేర్ రంగంలో కృత్రిమ మేధ, రోబోటిక్స్‌ల వినియోగంతో ఈ తరహా నిపుణులను ఈ రంగం స్వాగతిస్తోంది.
- బహుముఖాల్లో విస్తరిస్తున్న ఈ-కామర్స్ రంగం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను తలచుకుంటే ఈ రంగంలో మరెంతగా అవకాశాలున్నాయోనన్న ఆశలు రేకెత్తుతాయి. ఆసోచామ్ లెక్కల ప్రకారం ప్రస్తుతం 3.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ-కామర్స్ రంగం.. ఏఐ, రోబోటిక్స్, డ్రోన్ వంటివాటిలో సాంకేతిక వినియోగ నిపుణుల కోసం ఎదురుచూస్తోంది.
- గ్రీన్ ఫ్లానెట్ దిశగా అడుగులు వేయాల్సిన్నది ప్రపంచదేశాల ఆకాంక్ష. పర్యవసానంగా వాతావరణ మార్పు (క్లైమాటిక్ చేంజ్), పర్యావరణ పరిరక్షణ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్) రంగాలు ఉద్యోగాల రీత్యా సుసంపన్నం అవుతున్నాయి. ఈ రంగాల్లో సాంకేతికత వినియోగంతో నూతన నైపుణ్యాల ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి.
- 2024లో ఇంకా ప్రపర్ధమానమయ్యేవి- **సైబర్ సెక్యూరిటీ, ఎడ్యుకేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ, డేటా అనాలిసిస్, మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, మీడియా మేనేజ్‌మెంట్.** ఈ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ఫలితంగా నైపుణ్యాలున్న యువత కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయి.

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

పేద విద్యార్థులకు ఉపకారం

ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్

ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులు చదువలేకపోతుంటారు చాలామంది పేద విద్యార్థులు. ఇలాంటివారికి గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ స్కీం-2023 పేరుతో ఉపకారవేతనాన్ని అందిస్తోంది- లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ). అర్హులైన విద్యార్థులు జనవరి 14 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

జనరల్ స్కాలర్‌షిప్

2022-23 విద్యా సంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్/ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2,50,000 మించకూడదు. ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలలు/ సంస్థల్లో ఏదైనా డిగ్రీ, మెడిసిన్, ఇంజినీరింగ్, ఇంటిగ్రేటెడ్, డిప్లొమా, వృత్తి విద్య లేదా తత్సమానమైన కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపకార వేతనం అందుతుంది.



ఎంపికైతే: జనరల్ స్కాలర్‌షిప్‌నకు మెడిసిన్ విద్యార్థులకైతే ఏటా రూ.40వేలు ఇస్తారు. మూడు విడతలు (రూ.12000/ రూ.12000/ రూ.16000) చొప్పున అందుతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులైతే ఏడాదికి రూ.30 వేలు ఇస్తారు. మూడు విడతల్లో (రూ.9000/ రూ.9000/ రూ.12000) చెల్లిస్తారు. డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ కోర్సులు, డిప్లొమా, ఒకేషనల్ కోర్సులు చేసేవారికైతే ఆ కోర్సు పూర్తయ్యేవరకు ఏటా రూ.20వేల చొప్పున ఇస్తారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో (రూ.6000/ రూ.6000/ రూ.8000) బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

స్పెషల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్

పదో తరగతి తర్వాత బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి ఇది ఉద్దేశించింది. 2022-23 విద్యా సంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థి తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2,50,000 మించకూడదు. ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలలు/ సంస్థల్లో ఇంటర్మీడియట్, ఒకేషనల్, డిప్లొమా, ఐటీఐ కోర్సు అభ్యసిస్తున్న బాలికలకు ఉపకారవేతనం అందుతుంది.

ఎంపికైతే: స్పెషల్ గర్ల్ చైల్డ్ స్కీమ్ కింద ఎంపికైన విద్యార్థినులకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇస్తారు. పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్, ఒకేషనల్/ డిప్లొమా కోర్సులను పూర్తి చేసేందుకు ఈ మొత్తాన్ని మూడు విడతల్లో (రూ.4500/ రూ.4500/ రూ.6000) చెల్లిస్తారు.

ఎంపిక విధానం: కనీస అర్హతగా పేర్కొన్న టెన్త్ లేదా ఇంటర్‌లో పొందిన మార్కుల మెరిట్, కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆధారంగా అభ్యర్థులను స్కాలర్ షిప్‌నకు ఎంపిక చేస్తారు. తక్కువ ఆదాయ వర్గాలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-01-2024.

వెబ్‌సైట్: https://licindia.in/documents/d/guest/gjf-scholarship-scheme-2023

అధ్యాపక హోదా అందుకోవాలంటే?

బి.ఎ. (సంస్కృతం) పూర్తిచేశాను. ఎంఏ తర్వాత అధ్యాపక ఉద్యోగం సంపాదించాలంటే ఏ పరీక్షలు రాయాలి? - నీరజ

■ సంస్కృత విభాగంలో ఇంటర్మీడియట్ స్థాయిలో బోధించడానికి లెక్చరర్ అవ్వాలంటే ఎంఏలో కనీసం 55% మార్కులు పొందివుండాలి. డిగ్రీ కళాశాల/ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అవ్వాలంటే- అదనంగా సంస్కృతంలో యూజీసీ నెట్/ సెట్ ఉత్తీర్ణత కూడా సాధించాలి. నెట్/ సెట్‌లో ఉత్తీర్ణత సాధించలేకపోతే, పీహెచ్‌డీ అయినా చేసి ఉండాలి. యూజీసీ నియమాలు పాటించే ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో కూడా ఇవే నిబంధనల ప్రకారం నియామకాలు చేపడతారు. ఈ మధ్యనే నెట్ పరీక్షలో హిందూ స్టడీస్, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ అని రెండు కొత్త సబ్జెక్టులను కూడా చేర్చారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల కోసం ఆయా విభాగాలకు సంబంధించిన శాస్త్ర విషయాల్లో పూర్తి పరిజ్ఞానం ఉండాలి. ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్ అవ్వాలంటే.. సంబంధిత పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే రాత పరీక్షలో మెరుగైన ప్రతిభ కనపర్చి, ఆ తర్వాత ఇంటర్వ్యూలోనూ విజయం సాధించటం అవసరం.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

వర్క్ ఫ్రమ్ హోమ్

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్

సంస్థ: బుద్ధా ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఇన్‌కార్పొరేషన్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ce4556

టెలికాలింగ్

సంస్థ: క్యూరియోసిటీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8b67ae

హైదరాబాద్‌లో

వేర్‌హౌస్ ఆపరేషన్స్

సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,500
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, హిందీ, తెలుగు మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/65f66b

2. డిజిటల్ మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: జనవరి 9
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/fea6b0

తాజా ఇంటర్న్‌షిప్‌లు

రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్

సంస్థ: కెరియర్‌పీడియా ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: గూగుల్ షీట్స్ ప్రొఫిషియన్సీ, స్టూడెంట్ ఇంటరాక్షన్, స్టూడెంట్ ఆన్‌బోర్డింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/0065a9

పెట్రికర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్

1. కంటెంట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/bef092

2. సెకండరీ రిసెర్చ్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: రిసెర్చ్, అనాలిసిస్, డేటా కలెక్షన్, రిపోర్ట్ రైటింగ్, కొలాబరేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/34d76f

3. రిసెర్చ్ (ఎంటర్‌టైన్‌మెంట్)

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: డేటా కలెక్షన్ అండ్ అనాలిసిస్, మార్కెట్ రిసెర్చ్, రిపోర్ట్ జనరేషన్, మీడియా మానిటరింగ్, లిటరేచర్ రివ్యూ, అనలిటికల్ స్కిల్స్, క్వాంటిటేటివ్ అండ్ క్వాలిటేటివ్, డేటా సింథసిస్, రిపోర్ట్ రైటింగ్, కొలాబరేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6e63cb

4. గ్రాఫిక్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్ నైపుణ్యాలు
☛ internshala.com/i/beb27d

5. జర్నలిజం

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: యాంకరింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ మాట్లాడటం, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c238e9

6. విజువల్ కమ్యూనికేషన్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 10
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్, సోషల్ మీడియా కంటెంట్ క్రియేషన్, ఫొటోగ్రఫీ అండ్ వీడియో ఎడిటింగ్, బ్రాండ్ కన్సిస్టెన్సీ, క్రాస్ ఫంక్షనల్ కొలాబరేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ef823a

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: మెటాపాయింటర్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జనవరి 9
అర్హతలు: డిజిటల్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, సేల్స్, సేల్స్ ఫోర్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3f7d96

మార్కెటింగ్ అండ్ సేల్స్

సంస్థ: ఆబ్లిటెక్
స్టైపెండ్: నెలకు రూ.5,000-7,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: బిజినెస్ రిసెర్చ్, కంటెంట్ రైటింగ్, డిజిటల్, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్, సేల్స్, సేల్స్‌ఫోర్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/914427

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎన్ఎండీసీలో స్పెషలిస్ట్ డాక్టర్లు

ఎన్ఎండీసీ అపోలో సెంట్రల్ హాస్పిటల్ కింది పోస్టుల భర్తీకి రెగ్యులర్, ఒప్పంద ప్రాతిపదికన ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
1. స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్) 2. స్పెషలిస్ట్ (ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ)
3. స్పెషలిస్ట్ (మెడిసిన్) 4. స్పెషలిస్ట్ (అనస్థీషియాలజీ)
5. స్పెషలిస్ట్ (రేడియాలజీ) 6. జీడీఎంవో
అర్హత: సంబంధిత పోస్టును అనుసరించి ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డీఏ, డీఎంఆర్‌డీ, డీ (ఆర్థో) వీటితో పాటు పని అనుభవం ఉండాలి.
వయసు: 55 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు : 5-01-2024న అపోలో హెల్త్ సిటీ అరిలోవ, చినగడలి, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)
07-01-2024న ఎన్ఎండీసీ ఆఫీస్(జీఈసీ) బొరియకల, షెజ్బహర్, రాయ్‌పూర్ (చత్తీస్‌గఢ్)
వెబ్‌సైట్: https://www.nmdc.co.in/

సీఎస్ఐఆర్‌లో 12 సైంటిస్ట్‌లు

సెంట్రల్ గ్లాస్ అండ్ సెరామిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఐఆర్) 12 సైంటిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సైన్స్/ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్/ సెరామిక్ టెక్నాలజీ/ మెటీరియల్స్ ఇంజినీరింగ్/ మెటీరియల్స్ సైన్స్/ మెటలర్జికల్ అండ్ మెటీరియల్ ఇంజినీరిగ్/ ఫిజిక్స్ విభాగాల్లో పీహెచ్‌డీ, ఎంఈ, ఎంటెక్.
వయసు: 32 ఏళ్లు మించరాదు
దరఖాస్తు ఫీజు: రూ. 500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24-01-2024
వెబ్‌సైట్: https://www.cgcri.res.in/

ఐటీ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

భాస్కరాచార్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్ (బీఐఎస్ఏజీ-ఎన్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఐటీ ఎగ్జిక్యూటివ్: 54 ఖాళీలు
అర్హత: బీఎస్సీ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ బీసీఏ
దరఖాస్తుకు చివరి తేదీ: 12-01-2024
దరఖాస్తు: ఈమెయిల్ ద్వారా
వెబ్‌సైట్: https://bisag-n.gov.in/

వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలు

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఒప్పంద ప్రాతిపదికన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్/ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ఖాళీలను భర్తీ చేస్తోంది.
అర్హత: ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో బీఎస్సీ నర్సింగ్. లేదా సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఫర్ కమ్యూనిటీ హెల్త్ (సీపీసీహెచ్) కోర్సుతో బీఎస్సీ.
వయసు: జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు అయిదేళ్ల సడలింపు ఉంటుంది.
ఎంపిక: విద్యార్హతల్లో సాధించిన మార్కులు, ఉత్తీర్ణత సంవత్సరం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: ఓసీ అభ్యర్థులకు రూ.300, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, బీసీ అభ్యర్థులకు రూ.100.

కడప జోన్‌లో..

కడప జోన్-4లోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో 32 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్/ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ఖాళీల భర్తీకి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.
జోన్-4 కడప పరిధిలోని జిల్లాలు: కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, అన్నమయ్య, నంద్యాల, శ్రీ సత్యసాయి, తిరుపతి.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, ఓల్డ్ రిమ్స్, కడప' చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 12.01.2024. **కౌన్సెలింగ్ తేదీ:** 14.02.2024.
వెబ్‌సైట్: http://hmfw.ap.gov.in/

గుంటూరు జోన్‌లో..

గుంటూరు జోన్-3లోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో 15 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్/ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) ఖాళీల భర్తీకి వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.
జోన్-3 గుంటూరు పరిధిలోని జిల్లాలు: గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక, గుంటూరు చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 12.01.2024. **కౌన్సెలింగ్ తేదీ:** 14.02.2024.
వెబ్‌సైట్: http://hmfw.ap.gov.in/

రాజమహేంద్రవరం జోన్‌లో..

రాజమహేంద్రవరం జోన్-2లోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో 15 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్/ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) ఖాళీల భర్తీకి వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, ఓల్డ్ రిమ్స్, కడప చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 12.01.2024.
కౌన్సెలింగ్ తేదీ: 14.02.2024. **వెబ్‌సైట్:** http://hmfw.ap.gov.in/

విశాఖపట్నం జోన్‌లో..

విశాఖపట్నం జోన్-1 పరిధిలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో 8 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్/ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) ఖాళీల భర్తీకి వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.
దరఖాస్తు: దరఖాస్తులను గూగుల్ ఫాం ద్వారా పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 12.01.2024.
కౌన్సెలింగ్ తేదీ: 14.02.2024. **వెబ్‌సైట్:** http://hmfw.ap.gov.in/

చదువు
■ e-mail: edc@eenadu.in
10
హైదరాబాద్ ఈనాడు
బుధవారం జనవరి 3, 2024

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in